# చిచ్చుపెట్టే పార్టీలతో జాగ్రత్త

- పనిచేసే బీఆర్ఎస్‌ను ఆదరించండి
- ఆరు గ్యారెంటీలను నమ్మవద్దు
- పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- బ్రాహ్మణపల్లిలో ఇంటింటా ప్రచారం



బ్రాహ్మణపల్లిలో మాట్లాడుతున్న పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి, అక్టోబర్ 29: కులమతాల పేరిట చిచ్చుపెట్టే పార్టీలతో జాగ్రత్తగా ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి ప్రజలను హెచ్చరించారు. పనిచేసే బీఆర్ఎస్ సర్కారును ఆదరించాలని కోరారు. అధికారంలోకి వస్తామని కలలు గంటున్న కాంగ్రెస్ నేతలవి దింపుడు కల్లం ఆశలేనని ఎద్దేవా చేశారు. ఆదివారం పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లిలో ఎమ్మెల్యే విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను నమ్మితే అధోగతి పాలుకాకతప్పదన్నారు. తొమ్మిదన్నరేండ్లు ప్రజా సమస్యలు పట్టని కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఓట్ల కోసం ప్రజల వద్దకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. అబద్ధాలు చెబుతూ మభ్యపెట్టేందుకు యత్నిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ అంటేనే స్కాంలకు కేరాఫ్ అని నిప్పులు చెరిగారు. హస్తంపార్టీకి ఓటేస్తే అభివృద్ధి కనుమరుగవుతుందన్నారు. ప్రస్తుత పెద్దపల్లి కాంగ్రెస్ అభ్యర్థి 2009 నుంచి 2014 వరకు ఎమ్మెల్యేగా ఉన్నాడని..కానీ ప్రజలకు మాత్రం చేసింది శూన్యమని దుయ్యబట్టారు. ఆయనది అధికారం కోసం ఆరాటమే తప్పా సేవచేయాలనే ధ్యాసలేదని విమర్శించారు. ఆయన పనితీరును ఏవగించుకొనే ప్రజలు తగిన బుద్ధి చెప్పారనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధిని చూసే ఓటేస్తారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థికి భంగపాటు తప్పదన్నారు. ప్రజలు ఆలోచించి కారుగుర్తుకు ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.



మంథనిలోని రాజగృహలో పార్టీలో చేరిన కమాన్‌పూర్ మండలం పెరపల్లికి చెందిన నాయకులకు కండువాలు కప్పుతున్న పుట్ట మధూకర్

# సైనికుల్లా పనిచేయండి

- గడపగడపకు వెళ్లి పథకాలను వివరించండి
- కష్టపడ్డ వారిని కడుపులో పెట్టుకుంటాం
- మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- బీఆర్ఎస్‌లోకి పెద్దసంఖ్యలో యువకుల చేరిక
- కాంగ్రెస్ సీనియర్ నేత బర్ల చంద్రమౌళి సైతం..

మంథని, అక్టోబర్ 29: 'కార్యకర్తలు సైనికుల్లా పనిచేయండి..ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించండి..చేసిన పనులను చెప్పండి.' అంటూ పెద్దపల్లి జడ్పీ చైర్మన్, మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. మంథని పట్టణం పోచమ్మవాడకు చెందిన సుమారు 20మంది, కమాన్‌పూర్ మండలం పెరపల్లి గ్రామానికి చెందిన యువకులు 50 మంది యువకులు, ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ సర్పంచ్ బర్ల చంద్రమౌళి, బిరుదు రాజయ్య, నాంసాని నారాయణ, బర్ల రూపేశ్, రుణీల్‌కుమార్, కొట్టే సంపత్, కొలిపాక కుమార్ ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి మంథనిలో రాజగృహాలో పుట్ట మధూకర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ సభ్యత్వం కలిగిన ప్రతీ కార్యకర్తకు రూ. 2 లక్షల బీమా సౌకర్యాన్ని మనసున్న మహానేత సీఎం కేసీఆర్ అని కొనియాడారు. కాంగ్రెస్, బీజేపీలు కార్యకర్తలతో పని చేయించుకోవడం తప్పా వారి అభ్యున్నతి గురించి ఎన్నడూ ఆలోచన చేయలేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కష్టాల్లో పాలు పంచుకుంటూ, వారికి తగిన గుర్తింపు ఇస్తుందన్నారు. పనిచేసేవారిని కడుపులోపెట్టి దాచుకుంటామన్నారు. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో కార్యకర్తలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామాల్లో బీఆర్ఎస్‌ని మరింత బలోపేతం చేయడంతో పాటు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగురవేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, ఎంపీపీ జక్కుల ముత్తయ్య, జడ్పీటీసీ చెల్కల స్వర్ణలత అశోక్, వైస్ ఎంపీపీ సుధాటి రవీందర్‌రావు, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు నూనె కుమార్, సర్పంచ్ తుంగాని సమ్మయ్య, నాయకులు కొట్టే రమేష్, ఇనగంటి రామారావు, పోతుపెద్ది కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్యారెంటీలను నమ్మద్దు

- ప్రజా అంకితయాత్ర సభలో ఎంపీ వెంకటేశ్‌నేత



ప్రజా అంకితయాత్రసభలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్. చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్

జ్యోతినగర్, అక్టోబర్ 29: కాంగ్రెస్ అబద్ధాల గ్యారెంటీలను నమ్మవద్దని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేశ్ నేత ప్రజలకు సూచించారు. ఆదివారం రాత్రి ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్‌లో జరిగిన 2,3,4,5,23,24 డివిజన్లలో చేపట్టిన ప్రజా అంకితయాత్ర సభలో ఎంపీ మాట్లాడారు. మొన్న కర్ణాటకలో అక్కడి ప్రజలకు రైతులకు 7గంటలు కరెంట్ ఇస్తామని వారెంటీలు ఇచ్చి తీర అధికారంలోకి వచ్చాక 5గంటలే ఇస్తామంటుడ్రు. 5 గంటల కరెంటు కావాలా? 24గంటల కరెంటు కావాలో మీరే నిర్ణయం తీసుకోండి. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మళ్లీ తెలంగాణ అంధకారంలోకి వెళ్తుందని చెప్పారు. తెలంగాణ సీఎంగా కేసీఆర్ సంక్షేమానికి కేరాఫ్ అని అభివర్ణించారు. రామగుండం అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న కోరుకంటి చందర్‌ను గెలిపించాలని కోరారు.

## తెచ్చుకున్న తెలంగాణలో మన పాలనే ఉండాలి: బాల్క సుమన్

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో మనమే ఉండాలని, మళ్లీ కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే అంధకారం తప్పదని ప్రభుత్వ విప్. చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో అద్భుతమైన ప్రజస్వామ్యం కొనసాగుతోందని, మళ్లీ మూడో సారి సీఎం కేసీఆర్ సీఎంగా హ్యాట్రిక్ సాధించడం ఖాయమని చెప్పారు. ఆపద మొక్కులతో వస్తున్న కాంగ్రెస్ నేతల మాటలు నమ్మి మోసపోద్దన్నారు. రామగుండం ఎమ్మెల్యేగా చందర్ ప్రజా సేవకే పరమావధిగా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్న కోరుకంటి చందర్‌ను గెలిపించుకోవాలన్నారు. కోరుకంటి చందర్ మాట్లాడుతూ ప్రజల్లో తనకు వస్తున్న ఆదరణను ఓర్వలేక ప్రతిపక్షాలు నాపై అసత్యపై ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మీ కుటుంబంలో ఒక్కటిగా వస్తున్న బీఆర్ఎస్ పార్టీని గెలిపించి మరోసారి ఎమ్మెల్యేగా ఆశ్వీరదించాలని కోరారు. అనంతరం బీజేపీ జిల్లా నాయకులు సాదుల రాంబాబుతో పాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరగా వారికి ఎంపీ పార్టీ కండువాలు అందజేసి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ఎన్టీపీసీ పట్టణ అధ్యక్షుడు చెప్యాల రామారావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో రామగుండం బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్‌రావు, రామగుండం నగరపాలక డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, రమణారెడ్డి, క్రిష్ణవేణి, నాయకులు బుర్ర శంకర్‌గౌడ్, ఈదునూరి పర్వతాలు, శంకర్, మల్లేశం, చంధు, ఈదునూరి అశోక్ పాల్గొన్నారు.

# మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి

- మెడికల్ కాలేజీని తెచ్చి ప్రజల కలను నెరవేర్చిన
- కారు గుర్తుకు ఓటేసి ఆశీర్వదించండి
- కేసీఆర్‌ను గెలిపించి హ్యాట్రిక్ సీఎం చేద్దాం
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్
- గోదావరిఖనిలో ముమ్మర ప్రచారం

గోదావరిఖని, అక్టోబర్ 29: రామగుండం ఎమ్మెల్యేగా మళ్లీ గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రజలకు భరోసాఇచ్చారు. మెడికల్ కాలేజీ తెచ్చి, నియోజకవర్గాన్ని రూ. 500 కోట్లతో అభివృద్ధి చేశానని చెప్పారు. ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటేయాలని అర్థించారు. కాంగ్రెస్ మాటలు విశ్వసిస్తే అధోగతి పాలుకాకతప్పదని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు విజయాన్ని కట్టబెట్టి కేసీఆర్‌ను మూడోసారి సీఎంను చేయాలని కోరారు. ఆదివారం గోదావరిఖని బస్టాండ్ ఏరియాలో ఎన్నికల ప్రచారం చేశారు. సీఎం చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. తెలంగాణ భవితకు భరోసగా సబ్బండ వర్గాలు లబ్ధి చేకూరేలా బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టో సీఎం కేసీఆర్ రూపొందించారని కొనియాడారు. రైతుబంధు ఎకరాకు ఏడాదికి రూ.16వేలు, తెల్లకార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా పథకం, ఒక కుటుంబానికి రూ.4వేలు బీమా చెల్లించి 5 లక్షల బీమా కల్పన, సన్న బియ్యం పంపిణీ, ఆసరా పింఛన్లు 5వేలకు పెంపు, వికలాంగుల పెన్షన్లు 6వేలకు పెంపు, సౌభాగ్యలక్ష్మి ద్వారా అర్హులైన మహిళకు నెలకు రూ.3వేలు, రూ.400లకే సిలిండర్, ఆరోగ్య శ్రీ 15లక్షలకు పెంచుతామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు తోకల రమేష్, అచ్చ వేణు, సంజీవ్, పీచర శ్రీనివాస్, గంగరాజు, సట్టు శ్రీనివాస్ తదితరులున్నారు.



బస్టాండ్ ఏరియాలో ఎన్నికల ప్రచారంలో మహిళను ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే కోరుకంటి చందర్

# ప్రతిపక్షాల డిపాజిట్ గల్లంతు చేయాలి

- పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి
- బీఆర్ఎస్‌లో జోరుగా చేరికలు



పెద్దపల్లిలో బీఆర్ఎస్‌లో చేరిన యువకులతో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

పెద్దపల్లి/ పెద్దపల్లి టౌన్/ పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 29: అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్షాల డిపాజిట్లు గల్లంతు చేయాలని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి ఓటర్లకు పిలుపునిచ్చారు. పెద్దపల్లి, కాల్వ శ్రీరాంపూర్, సుల్తానాబాద్ మండలాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, 200 మంది ముస్లింలు బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి పెద్దపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అలాగే పెద్దపల్లి మండలం బ్రాహ్మణపల్లిలో ముమ్మర ప్రచారం చేశారు. ఆయాచోట్ల మాట్లాడారు. కార్యకర్తలు కష్టపడి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ దాసరి మమతారెడ్డి, కౌన్సిలర్లు దేవానంది రమాదేవి, పెద్ది గీతాంజలి, అంజుం ఖరిర్‌ఖాన్, నాయకులు అజిజ్, కుక్క కనకరాజు, కాశీపాక వాసు, యెన్నం రవీందర్, పల్లె మధు, కలీం పాషా, రెహమాన్, ఇమ్మారాన్, సాహిల్, మంజుర్ వాజిద్, ఖలీల్ భాయి, జలీల్, చింతల చిట్టి బాబు, మాడిశెట్టి తిరుపతి, కడప సంతోశ్, చింతలఫణి సత్యనారాయణరెడ్డి, వేముల రామ్మూర్తి, పురం ప్రేమ్ చందర్‌రావు, బుర్ర శ్రీనివాస గౌడ్, పెద్దపల్లి పట్టణాధ్యక్షుడు ఉప్పు రాజ్‌కుమార్, కౌన్సిలర్లు రమాదేవి, పస్తం హనుమంతు, రేవెల్లి స్వామి, నాయకులు బాబురావు, తోఫిక్, సయ్యాద్ సోహెల్ పాల్గొన్నారు.